వికారాబాద్ : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాల వేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, పక్కన కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్ : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

బాబు జగ్జీవన్ రామ్.. సమతావాది

- జిల్లాలో జయంతి ఉత్సవాలు
- విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు

భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం, అంటరానితనం నిషేధం, జమీందారీ వ్యవస్థ రద్దు తదితర మౌలిక విషయాలను స్వాతంత్ర్యానికి ముందే ప్రజలకు పరిచయం చేసిన సమతావాది బాబు జగ్జీవన్ రామ్ అని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. సామాజిక, రాజకీయ ఉద్యమాలను ఏకకాలంలో నడిపిన యోధుడు అని కొనియాడారు. శనివారం ఆయన జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. దళితుల అభ్యున్నతి కోసం పని చేస్తూ. వారిని సామాజికంగా బలవంతుల్ని కావించే ఉద్యమాలను నిర్వహించారన్నారు. విద్యార్థి దశ నుంచే కలకత్తాలో గురు రవిదాస్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తూ సాంస్కృతిక పునరుజ్జీవనానికి పాటుపడ్డారని, మరోవైపు గాంధీ తదితర మహనీయుల ప్రోద్బలంతో స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ ప్రతీక్‌జైన్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్‌రెడ్డి, మెతుకు ఆనంద్, ఎస్పీ నారాయణరెడ్డి, ఉపాధ్యాయ, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్ నెట్‌వర్క్, వికారాబాద్ జిల్లా, ఏప్రిల్ 5

తాండూరు: జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నేతలు

పరిగి: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి: బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



వికారాబాద్ : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్ : జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి, పోలీసులు



నవాబుపేట : జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు

షాపింగ్ మాల్‌పై చర్యలు తీసుకోవాలి

వికారాబాద్, ఏప్రిల్ 5 : మహిళలకు రూ.9లకే చీర ఇస్తామని మోసం చేసిన జేఎల్ఎం షాపింగ్ మాల్‌పై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి వై గీత తెలిపారు. శనివారం మహిళలతో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆఫర్ ప్రకటించి మహిళలందరికీ 9 రూపాయలకే చీర ఇస్తామని విస్తృతంగా గ్రామాల్లో ప్రచారం చేసి ప్రారంభోత్సవానికి పాల్గొనాలని ఆహ్వానించారన్నారు. జేఎల్ఎం ఆహ్వానానికి స్పందించి వచ్చిన మహిళలకు ఉదయం 6 నుంచి సాయంత్రం వరకు ఎండలో నిల్చోబెట్టి వారికి కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. షాపిం గ్ మాల్ ప్రారంభోత్సవం అనంతరం కొంత మంది మహిళలకు మాత్రమే చీరలు అందజేసి, మిగతా వారందరినీ అక్కడి నుంచి వెళ్లిపొమ్మని అవమానపర్చారని తెలిపారు. మహిళలను ఇబ్బందులకు గురి చేయడంతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో మహిళలు ఉన్నారు.

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి గీత

వివాహిత ఆత్మహత్య

మర్పల్లి, ఏప్రిల్ 5 : ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్లాపూర్‌లో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన బేగరి లక్ష్మి (49)కి భర్త రాములు, కుమారులు మహేశ్, మహిపాల్ ఉన్నారు. చిన్న కుమారుడు మహిపాల్ 3 నెలల క్రితం మృతి చెందాడు. అప్పటి నుంచి ఆమె కుమారుడిని తలచుకుంటూ ఉండేది. మనస్తాపంతో శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నది. మృతురాలి పెద్ద కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సురేశ్ తెలిపారు.

కల్వర్టులోకి దూసుకెళ్లిన కారు

తాండూరు రూరల్, ఏప్రిల్ 5 : అదుపు తప్పి ఓ కారు కల్వర్టులో పడిపోయింది. మండల పరిధిలోని అల్లాపూర్ సమీపంలోని ఓ కల్వర్టులో శనివారం అతివేగంగా వచ్చిన కారు పడిపోయింది. అదే సమయంలో కారులోని బెలూన్స్ తెరుచుకోవడంతో కారులోని ఇద్దరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. పోలీసు కేసు నమోదు కాలేదు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

తాండూరు రూరల్, ఏప్రిల్ 5 : ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు కరణ్‌కోట ఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని చంద్రవంచ గ్రామ శివారులోని వాగులో నుంచి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నామని తెలిపారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

అటవీ భూములను ఆక్రమిస్తే చర్యలు

ధారూరు, ఏప్రిల్ 5 : అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ధారూరు అటవీ శాఖ రేంజ్ అధికారి బి.రాజేందర్ హెచ్చరించారు. శనివారం ధారూరు అటవీ శాఖ రేంజ్ పరిధిలోని మదునంతపూర్, రాంపూర్ గ్రామల పరిధిలో ఉన్న అటవీ భూములను అక్రమంగా సాగు చేసేందుకు కొందరు యత్నిస్తున్నారని ఆయన తెలిపారు. వాటి నివారణకు అటవీ భూముల్లో కందకాలు తీయిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అటవీ భూముల్లో ఎలాంటి సాగు పనులు చేపట్టరాదని హెచ్చరించారు. ఎవరైనా సాగు చేసేందుకు యత్నిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట డిప్యూటీ రేంజ్ అధికారి హేమ, బీట్ అధికారి వీరాబాబు, అటవీశాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

PUBLIC NOTICE

Notice is hereby given that our Client G.Sudhakar Reddy, S/o. G.Venkat Reddy, intends to purchase the Agricultural Land admeasuring **Ac. 10.00 Gts.** in Sy.Nos. 726అ, situated at Koheda Village, Abdullapurmet Mandal, Ranga Reddy District (more fully described in Schedule of Property hereunder) from Sri Paruchuri Mahendra, S/o. P.Hanmantha Rao.

With regard to the above, if anyone has/have any claim, objection, right, title or interest in respect of the Schedule of Property by means of any Document/s i.e., Sale, Mortgage, Lease, Lien, Gift, Inheritance, Possession, or otherwise, is hereby required to make the same known in writing, along with supporting documents, within Seven **(7)** days from the publication of this notice, to the undersigned counsel at the address mentioned below.

If no objections are received within the stipulated time, it shall be presumed that there is/are no claim/s or encumbrance/s over the Schedule of Property and the transaction shall proceed accordingly.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of the Agricultural Land admeasuring Ac. 10.00 Gts. in Sy.No. 726అ, situated at Koheda Village, Abdullapurmet Mandal, Ranga Reddy District and bounded by: NORTH: Land of Anil Kishan, SOUTH: Land of Samala Venkat Reddy & Others, EAST: Land of Girish Sanghi, WEST: Layout Plots.

Sd/- M/s. G.V.S. GANESH, A.BHARATH KUMAR REDDY, Advocates
Flat No. 202, Kedar Abode, A-C Guards, IT Towers Lane, Hyderabad-500 004,
Mobile No. 9959391029.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, మా క్లయింటు స్వయంగా లేదా తమ నామినీలు / అసైనీల ద్వారా నందిగామ గ్రామం, నందిగామ మండలం, షాద్‌నగర్ తాలూకా, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఇండియా వద్ద గల సర్వే నెం. 1603/ఇ లో ఎక. 1.00 మరియు సర్వే నెం. 1607/లు లో ఎక. 1.00 విస్తీర్ణపు వ్యవసాయ భూమిని (దిగువ షెడ్యూల్‌లో (షెడ్యూల్ ఆస్తి) మరింత విపులముగా తెలియజేయబడినది) శ్రీ కంకంటి నారాయణ రెడ్డి (శ్రీ సురా సుధీర్ రెడ్డి తాత) గారిచే ఎగ్జిక్యూట్ చేయబడిన 01 ఆగస్టు, 2014 తేదీనాటి రిజిస్టర్డ్ విల్‌డీడ్ ద్వారా పొందినవారు అసలు యజమాని మరియు స్వాధీనదారు అయిన శ్రీ సురా సుధీర్‌రెడ్డి, తండ్రి: శ్రీ సురా సుబ్బరామిరెడ్డి నుండి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు.

దీనికి సంబంధించి ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు, సహజంగా లేదా లీగల్‌గా బ్యాంకులు / ఆర్థిక సంస్థలు / ఆసెట్ రికవరీ ఏజెన్సీలు / వ్యక్తిగత / కంపెనీలు మా క్లయింట్ కొనుగోలు చేయుటకు ప్రతిపాదించబడిన ఆస్తిపై అమ్మకం, మార్టిడి, తనఖా, గిఫ్ట్, చార్జ్, నిర్వహణ, వారసత్వం, స్వాధీనత, లీజు, కౌలు, ఉప-కౌలు, లీన్, లైసెన్స్, అమ్మకం ఒప్పందం, ఏదేని అగ్రిమెంట్ లేదా ఇతర వినియోగాధికారం లేదా ఏదేని డిక్రీ, ఉత్తర్వు లేదా అవార్డ్ క్రింద ఆదేశం లేదా నిర్లక్ష్యంచుటకు ఏదేని ట్రస్ట్ హక్కు క్రింద బైటిల్ లేదా లాభదాయకమైన ప్రయోజనం బదిలీ లేదా ఇతరత్రా క్లెయిమ్ ద్వారా సదరు షెడ్యూల్ ఆస్తి లేదా అందలి ఏదేని భాగానికి సంబంధించి ఏదేని అభ్యంతరం, క్లెయిమ్, ప్రయోజనం లేదా వివాదం కలిగి ఉన్నచో ఈ బహిరంగ ప్రకటన తేదీ నుండి 7 (ఏడు) రోజులలోగా అతని / ఆమె / దాని అభ్యంతరాలు / క్లెయిమ్‌లు / వివాదాల వివరాలను తెలియజేసే మద్దతునిచ్చే డాక్యుమెంటరీ రుజువుతో దిగువ సంతకందారునకు సంప్రదించవచ్చును. లేనిచో, సదరు షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఎలాంటి మూడవ పార్టీ క్లెయిమ్‌లు / అభ్యంతరాలు / వివాదాలు లేవని భావించి మా క్లయింట్ సదరు అమ్మకం లావాదేవీ పూర్తి చేసుకుంటారు మరియు ఆతరువాత ఎలాంటి క్లెయిమ్‌లు / అభ్యంతరాలు / వివాదాలు అనుమతించబడవు.

ఆస్తి షెడ్యూల్

A) నందిగామ గ్రామం, నందిగామ మండలం, షాద్‌నగర్ తాలూకా, రంగారెడ్డి జిల్లా వద్ద గల **సర్వే నెం. 1603/ఇ** (పాత సర్వే నెం. 1603)లో ఎక. 1.00 విస్తీర్ణపు వ్యవసాయ మెట్ట భూమి యావత్తు, **సరిహద్దులు: ఉత్తరం:** సర్వే నెం. 1607 కలిగిన భూమి, **దక్షిణం:** వీర్లపల్లికు వెళ్లే రోడ్, **తూర్పు:** జాతీయ రహదారి రోడ్, **పడమర:** సర్వే నెం. 1603లో మిగిలిన భూమి,

B) నందిగామ గ్రామం, నందిగామ మండలం, షాద్‌నగర్ తాలూకా, రంగారెడ్డి జిల్లా వద్ద గల **సర్వే నెం. 1607/లు** (పాత సర్వే నెం. 1607)లో ఎక. 1.00 విస్తీర్ణపు వ్యవసాయ మెట్ట భూమి యావత్తు, **సరిహద్దులు: ఉత్తరం:** చాకలి నాగయ్యకు చెందిన భూమి, **దక్షిణం:** సర్వే నెం. 1603 కలిగిన భూమి, **తూర్పు:** వంకాయల బాల్‌రెడ్డి, తండ్రి: రారెడ్డికి చెందిన భూమి, **పడమర:** సర్వే నెం. 1607లో మిగిలిన భూమి.

సం/- ఆర్.వి.ఎస్. రాఘవేందర్ రావు, అడ్వకేట్
కార్యాలయం: ఇం.నెం. 12-13-387, 2వ అంతస్తు, వీధి నెం. 1, లేన్ నెం. 1, తార్నాక, సికింద్రాబాద్,
సెల్ నెం. 9440521711.

ముక్కు మూసుకోవాల్సిందే!

- అల్లాపూర్‌లో పడకేసిన పారిశుధ్యం
- కంపు కొడుతున్న పరిసరాలు
- నిండిన మురుగు కాల్వలు.. వెదజల్లుతున్న దుర్వాసన
- బీఆర్ఎస్ హయాంలో పరిశుభ్రతకు నిలయం

మురుగునీటితో నిండిపోయిన కాల్వ

తాండూరు రూరల్, ఏప్రిల్ 5 : మండల పరిధిలోని అల్లాపూర్‌లో పారిశుధ్యం లోపించింది. మురుగు కాల్వలు శుభ్రంగా లేకపోవడంతో ఈగలు, దోమలు పెరుగుతున్నాయి. దీంతో రోగాలకు నిలయంగా మారుతున్నది. గ్రామంలో పారిశుధ్యం పడకేసింది. మురుగు కాల్వలు నిండి పై నుంచి పారుతున్నాయి. పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోమలు, ఈగల కారణంగా ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తెచ్చినా సమస్య పరిష్కారం కావడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అల్లాపూర్‌లో రోడ్డుకు ఇరువైపులా మురుగు పారుతున్నది. ఈ మురుగు అంతా జాతీయ రహదారిపైకి వస్తున్నది. మురుగు కాల్వలు సరిగ్గా లేకపోవడంతో రోడ్లపై పారుతున్నది. అలాగే స్కూల్ సమీపంలో ప్రాజెక్టుకు చెందిన కాల్వల్లోకి మురుగు వదలడంతో పందులు, ఈగలు, దోమలు చేరుతున్నాయి. సమీపంలోని మైనార్టీ కాలనీ ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. అలాగే కుళాయికి ట్యాప్ లేక, తాగునీరు వృథాగా పోతున్నది.

ఇండ్ల మధ్య మురుగు కాల్వ దుస్థితి

బీఆర్ఎస్ హయాంలో..

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పారిశుధ్య కార్మికులు ఎప్పటి కప్పుడు గ్రామంలోని రోడ్లన్నీంటిని కార్మికులు పరిశుభ్రంగా ఉంచేవారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ట్రాక్టర్ల ద్వారా తరలించేవారు. ప్రస్తుతం పారిశుధ్య కార్మికులకు కనీసం జీతాలు ఇవ్వలేని దుస్థితిలో గ్రామ పంచాయతీ ఉంది. ట్రాక్టర్ డ్రైవర్ అందుబాటులో ఉండడం లేదు. ఎక్కడి చెత్త అక్కడ ఉండిపోవడంతో మురుగు కాల్వలు శుభ్రం చేయకపోవడంతో గ్రామస్తులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామాన్ని పారిశుధ్య పనులు సంపూర్ణంగా చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

వాహనదారులకు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై సత్యనారాయణ

కొడంగల్, ఏప్రిల్ 5 : వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్సై సత్యనారాయణ సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో శనివారం వాహనాలను తనిఖీ చేశారు. వాటిలో నంబర్ ప్లేట్ లేని 33 వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు అంశాలపై అయన అవగాహన కల్పించారు. వాహనాలకు తప్పనిసరిగా నంబర్ ప్లేట్ పెట్టుకోవాలన్నారు. వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన పత్రాలు ఉంచుకోవాలన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని సూచించారు. నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడారంగం అభివృద్ధికి కృషి

పరిగి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, ఏప్రిల్ 5 : క్రీడారంగం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పరిగిలోని మినీ స్టేడియంలో పరిగి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ ఎమ్మెల్యేతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రతి క్రీడాకారుడు తమ ప్రతిభను చాటుకునేందుకు ఇలాంటి టోర్నమెంట్లు చక్కటి వేదికలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోను మట్టిలో మాణిక్యాల్లాంటి క్రీడాకారులు ఉన్నారని తెలిపారు. చక్కటి శిక్షణతోపాటు ఆటతీరు మెరుగుపరుచుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని వారు చెప్పారు. క్రీడల నిర్వహణకు తమ సహకారం పూర్తిస్థాయిలో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొప్పుల అనిల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ సర్పంచ్ సిద్ధాంతి పార్థసారథి, నాయకులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

బీమా లేని వాహనాలే ఎక్కువ

- 82 లక్షల వాహనాల్లో రెన్యువల్ కానివి 47 శాతం
- ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయని వాహనాలపై ఆర్టీఏ దృష్టి
- హైదరాబాద్‌లోనే అధిక వాహనాలున్నట్టు తేల్చిన అధికారులు
- ప్రత్యేక డ్రైవ్‌లతో వాహనదారులపై కేసు నమోదు
- 2 వేల జరిమానాతో పాటు జైలు శిక్ష పడే అవకాశం
- వాహనాల ఇన్సూరెన్స్ రెన్యూవల్ చేయించుకోవాలని ఆర్టీఏ సూచన

సిటీబ్యూరో, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): అనుకోకుండా జరిగే ప్రమాదాల్లో అదృష్టం బాగుంటే ఏం కాకపోవచ్చు. కానీ ఏదైనా జరగరానిది జరిగితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. అందుకే వాహనం నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటించడం ఎంత ముఖ్యమో.. ఆ వాహనానికి బీమా చేయించడం కూడా అంతే ముఖ్యం. ప్రమాద సమయంలో ఇటు వాహనానికి అటు వ్యక్తికి కొంత ధైర్యాన్నిచ్చేది భీమా. అయితే గ్రేటర్‌లో వాహనదారులు తమ బండ్లకు ఇన్సురెన్స్ రెన్యువల్ చేయించడం లేదని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. కొత్తగా వాహనం కొనుగోలు చేసే సమయంలో మినహా.. ఆ తర్వాత బీమా రెన్యువల్‌కు ఆసక్తి చూపడం లేదు. ఈ నిర్లక్ష్యమే ప్రాణాల మీదకు తెస్తున్నదని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇన్సూరెన్స్‌ను భారంగా భావించకుండా రెన్యువల్ చేయించుకోవాలని సూచిస్తున్నారు. అందులో భాగంగా గ్రేటర్‌లో వాహనాల ఇన్సూరెన్స్ రెన్యువల్‌పై రవాణా శాఖ అధికారులు దృష్టి సారించారు.

హైదరాబాద్‌లోనే అధికం..!

వాహనాల రిజిస్ట్రేషన్లలో హైదరాబాద్ ముందు వరుసలో నిలుస్తుంది. హైదరాబాద్ పరిధిలో ఖైరతాబాద్, మెహిదీపట్నం, బండ్లగూడ, మూసారంబాగ్, తిరుమలగిరి ఆర్టీఏ కార్యాలయాలు ఉండగా... గ్రేటర్ పరిధిలోకి వచ్చే రంగారెడ్డిలో కొండాపూర్, అత్తాపూర్ కార్యాలయాలు ఉన్నాయి. మేడ్చల్-మల్కాజిగిరి పరిధిలో ఉప్పల్, కూకట్‌పల్లి ఆర్టీఏ కార్యాలయాలు ఉన్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్ పరిధిలో ఇప్పటివరకు 40.66 లక్షల అన్ని రకాల వాహనాలు ఉండగా... రంగారెడ్డి పరిధిలో 20.39 లక్షలు, మేడ్చల్-మల్కాజిగిరి పరిధిలో 21.40 లక్షల వరకు ఉన్నట్లుగా రవాణా శాఖ రికార్డులు చెబుతున్నాయి. దీంతో ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దాదాపు 82,45,304 వాహనాలు ఉన్నాయి. ఇందులో ద్విచక్ర వాహనాలు 58,71539 వాహనాలు ఉండగా కార్లు ఆ తర్వాతి స్థానంలో ఉన్నాయి. కాగా, రెన్యూవల్ కానీ వాహనాలు అధికంగా హైదరాబాద్‌లోనే ఉన్నాయి. గ్రేటర్‌లో మొత్తం 82,45,304 వాహనాలు ఉండగా ఇందులో 47 శాతం వాహనాలు ఇన్సూరెన్స్ లేకుండానే నడుస్తున్నట్టు అధికారులు లెక్కలు తీశారు. అంటే సుమారు 38,75292 వాహనాలు ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయించకుండానే నిర్లక్ష్యంగా రాకపోకలు సాగిస్తున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో అధికారులు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

గ్రేటర్‌లో వాహనాల సంఖ్య ఇలా

హైదరాబాద్ జిల్లా - 40,66100
రంగారెడ్డి జిల్లా -20,39,177
మేడ్చల్ జిల్లా - 21,40027
మొత్తం గ్రేటర్ పరిధిలో వాహనాల సంఖ్య - 82,45,304
ఇన్సూరెన్స్ చేయించుకోవాల్సినవి - 38,75292

నేడు మద్యం షాపులు బంద్

సిటీబ్యూరో, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో ఆదివారం ఉదయం పదిగంటల నుంచి రాత్రి పది గంటలవరకు మద్యం షాపులు బంద్ చేయాలంటూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో శ్రీరామనవమి శోభయాత్ర ఉన్నందున శాంతిభద్రతలు పరిరక్షించడంలో భాగంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు.

రౌడీషీటర్లపై బహిష్కరణ వేటు

పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు ఆదేశాలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఇద్దరు రౌడీషీటర్లను నగర బహిష్కరణ చేస్తూ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు ఆదేశాలు జారీచేశారు. నగరానికి చెందిన రాజేశ్‌అలియాస్ మెంటల్ రాజేశ్(33), మీర్‌పేట ప్రాంతానికి చెందిన సురేందర్ అలియాస్ సూరి అలియాస్ మోహీన్‌పై ఇప్పటికే రౌడీషీట్లు నమోదు చేశారు. కాగా.. వీరు తరచూ నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. ఈ మేరకు వీరిని నగర బహిష్కరణ చేస్తూ సీపీ సుధీర్‌బాబు ఆదేశాలు జారీచేశారు. వీరు నగరానికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని నగరవాసులకు సీపీ విజ్ఞప్తి చేశారు. ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కులకచర్ల, ఏప్రిల్ 5 : కులకచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. పాఠశాలలో కుక్, ఎంపీడబ్ల్యూ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈ పోస్టుకు 10వ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తామన్నారు. అలాగే కొడంగల్‌లోని గిరిజన గురుకుల పాఠశాలలో వాచ్‌మన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. తాండూరు బాలికల గిరిజన గురుకుల పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్, ఆఫీసు సబార్డినేట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈ నెల 5 నుంచి 15 సాయంత్రంలోపు పూర్తి వివరాలతో దరఖాస్తుతో పాటు అర్హత ధ్రువీకరణ పత్రాలు జిరాక్స్ కాపీలను రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్‌లో ఉన్న రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. మిగతా వివరాలకు 7382931496 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LAND FOR SALE

★ 20 గుంటల భూమి వికారాబాద్‌కు ఒక కిలోమీటర్ దూరంలో ఉన్నది. ఫామ్‌హౌస్‌కు మరియు ప్లాటింగ్‌కు ఉపయోగపడుతుంది. ధర: కోటీ 20 లక్షలు. సిట్టింగ్‌లో కొంత తగ్గుతుంది. Ph: 8309240590.
NT-336457

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962